**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.03.2021.**

**<u>మూడు వెండి సింహాల కేసులో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన అధికారులు, సిబ్బందికి నగదు రివార్డును ఇచ్చిన డి.జి.పి. గారు,</u>**

పోలీస్ శాఖలో ఉద్యోగ బాధ్యతలో భాగంగా కేసుల దర్యాప్తులో పోలీసు అధికారులు అత్యుత్తమ దర్యాప్తు ప్రమాణాలను, నైపుణ్యాలను కనబరిచి ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో మూడు వెండి సింహాల కేసును ఛేదించిన సిబ్బంది మరియు అధికారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారి చేతుల మీదుగా నగదు రివార్డును ప్రధానం చేయడం జరిగింది.

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో నిత్యం భక్తులతో రద్దీగా ఉండి భక్తుల రాకపోకలు జరిగే ప్రాంతంలో వెండి రథానికి వున్న మూడు వెండి సింహాల అపహరణకు గురి కావడం రాష్ట్రంలో సంచలనం కల్గించడంతో పాటుగా భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్-2 డి.సి.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., గారి పర్యవేక్షణలో వెస్ట్‌జోన్ ఏ.సి.పి. డా॥ శ్రీ కె.హనుమంతరావు సారధ్యంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.వెంకటేశ్వర్లు దర్యాప్తులో వారి సిబ్బందితో ప్రత్యేక బృందం అయిన ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్.ఐ. శ్రీ ఎస్.శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావులను ఏర్పాటు చేసి ఈ కేసును ఛేదించి నిందితుడిని గుర్తించడం జరిగింది.

ఈ సందర్భంగా ది.02.03.2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ పోలీస్ ప్రధాన కార్యాలయం, మంగళగిరి నందు గౌరవనీయులు డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారి చేతుల మీదుగా నగదు రివార్డు మరియు ప్రశంసలను అందుకున్న లా అండ్ ఆర్డర్-2 డి.సి.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., వెస్ట్‌జోన్ ఏ.సి.పి. డా॥ శ్రీ కె.హనుమంతరావు, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.వెంకటేశ్వర్లు మరియు ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్.ఐ. శ్రీ ఎస్.శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావులను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించి, ముమ్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ప్రోత్సహించడం జరిగింది.

--xx--